క్లుప్తంగా

భీమారం ఎస్సైగా రాజవర్ధన్ బాధ్యతలు

భీమారం: మండల ఎస్సైగా పనిచేసిన గట్ల సుధాకర్ మంచిర్యాల సీసీఎస్‌కి బదిలీపై వెళ్లారు. పెద్దపల్లి జిల్లా కాల్వ శ్రీరాంపూర్ మండల ఎస్సైగా పనిచేసిన రాజవర్ధన్ భీమారం ఎస్సైగా శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ ప్రజలతో మమేకమై శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని తెలిపారు. ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ శాంతిభద్రతలు కాపాడుతానని తెలిపారు.

జైపూర్ ఎస్సైగా ఉపేందర్..

జైపూర్: జైపూర్ ఎస్సైగా బదిలీపై పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ నుంచి వచ్చిన ఉపేందర్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన ఎస్సైగా రామకృష్ణ మంచిర్యాల టాస్క్‌ఫోర్స్‌కు బదిలీ అయ్యాడు.

శాకాంబరీగా వాసవీమాత



మంచిర్యాలఅర్బన్: స్థానిక విశ్వనాథస్వామి దేవస్థానంలో వైశాఖ మాసం సందర్భంగా శుక్రవారం వాసవి కన్యకాపరమేశ్వరి శాకంబరీగా భక్తులకు దర్శనమిచ్చింది. కార్యక్రమంలో ఈవో ముక్తారవి, ఆలయ అర్చకుడు బాలక్రిష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

పరిశుభ్రంగా ఉంచాలి

దండేపల్లి: గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలని డీఎల్‌పీవో ప్రభాకర్‌రావు అన్నారు. మొబైల్ యాప్ తనిఖీలో భాగంగా దండేపల్లి మండలం తాళ్లపేట గ్రామాన్ని శుక్రవారం సందర్శించారు. ఈసందర్భంగా గ్రామాల్లోని పలు వీధులను, డ్రైనేజీలను పరిశీలించారు. డ్రైనేజీల్లో నీరు నిల్వ ఉండకుండా చూడాలన్నారు. ఇంటింటికి వెళ్లి చెత్తను సేకరించాలని కోరారు. అనంతరం నర్సరీలోని మొక్కలను పరిశీలించారు. పంచాయతీ రికార్డులు, రిజిస్టర్లు తనిఖీ చేశారు. ఆయన వెంట ఎంపీవో సత్యనారాయణ ఉన్నారు.

రామ్మోహన్‌రావుకు సన్మానం

మంచిర్యాలటౌన్: మంచిర్యాల మెడికల్ కళాశాలకు హాజీపూర్ మండలం గుడిపేట్ గ్రామంలో స్థలాన్ని కేటాయించేందుకు కృషి చేసిన తెలంగాణ రాష్ట్ర ఫిల్మ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పూస్కూరి రామ్మోహన్‌రావును కలిసి శాలువాతో శుక్రవారం సన్మానించారు. ఈ కార్యక్రమంలో హాజీపూర్ జెడ్పీటీసీ పూస్కూరి శిల్ప, శ్రీనివాస్‌రావు, బొడ్డు శంకర్, దొమ్మటి సత్తయ్య, లక్సెట్టిపేట్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బియ్యాల తిరుపతి, సింగతి మురళి, బొడ్డు తిరుపతి, మంచిర్యాల మార్కెట్ కమిటీ డైరక్టర్ తోకల సురేశ్ యాదవ్ పాల్గొన్నారు.

పారిశుధ్య పనుల పరిశీలన

చెన్నూర్: వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని చెన్నూర్ మున్సిపాలిటీలో ప్రత్యేక పారిశుధ్య పనులను చేపట్టారు. శుక్రవారం 18వ వార్డులో పనులను ప్రారంభించారు. ఈ పనులను కౌన్సిలర్ శాంతారాణి, మున్సిపల్ కమిషనర్ గంగాధర్ పర్యవేక్షించారు. జూలై వరకు పనులు సాగుతాయని కమిషనర్ తెలిపారు.

అంధత్వ నివారణకు కంటి వెలుగు

కోటపల్లి: అంధత్వ నివారణ కోసం తెలంగాణ ప్రభుత్వం కంటి వెలుగు పథకాన్ని తీసుకొచ్చిందని ఎంపీపీ మంత్రిసురేఖా అన్నారు. శుక్రవారం బబ్బురుచెల్క గ్రామంలో కంటి వెలుగు పరీక్ష కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మంత్రిసురేఖా కంటి వెలుగు పరీక్ష కేంద్రాన్ని ప్రారంభించి పరీక్షలు చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ వాలశ్రీనివాసరావు, పీఏసీఎస్ చైర్మన్ సాంబగౌడ్, నాయకులు విద్యాసాగర్, శ్రీను, కృష్ణదాస్, పిల్లి సమ్మయ్య పాల్గొన్నారు.

వేసవి శిక్షణ శిబిరం ప్రారంభం

నస్పూర్: పట్టణ పరిధిలోని సీతారాంపల్లి జెడ్పీహెచ్‌ఎస్‌లో జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేసవి అథ్లెటిక్ శిక్షణ శిబిరాన్ని కౌన్సిలర్ సురిమిల్ల వేణు, జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ కార్యదర్శి మారయ్య ప్రారంభించారు. ఈ శిబిరం ఈ నెల 31వరకు కొనసాగుతుందని, పట్టణంలోని క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. క్రీడాకారులు పాల్గొన్నారు.

ఆత్మీయ సమ్మేళనానికి వినూత్న రీతిలో ఆహ్వానం

భీమారం: మండల కేంద్రంలో నిర్వహించే బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనానికి రావాలని శుక్రవారం మండలంలోని పోతన్‌పల్లిలో సర్పంచ్ గద్దెరాంరెడ్డి, నాయకులు ఆయిలి నరేందర్ మహిళలకు బొట్టుపెట్టి ఆహ్వానించారు. ఇప్పటి వరకు వాట్సాప్ గ్రూపుల ద్వారా ప్రచారం చేసిన నాయకులు తీరు మార్చుకొని ఇంటింటికి వెళ్లి రమ్మని పిలవడం అందరిని ఆకట్టుకుంది.

జేపీఎస్‌ల వినూత్న నిరసన



ప్లకార్డులతో నిరసన



అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందిస్తూ..

మంచిర్యాలరూరల్(హాజీపూర్): తమను రెగ్యులర్ చేస్తూ జేపీఎస్, ఓపీఎస్ వ్యవస్థను రద్దు చేయాలని కోరుతూ మంచిర్యాల ఐబీ చౌరస్తాలో చేపట్టిన నిరవధిక దీక్షా శుక్రవారం 8వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా రాణి రుద్రమాదేవి వేషాధారణలో చిన్నారి ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేశారు. జిల్లాలో చేపట్టిన దీక్షలకు మద్దతు తెలియజేస్తున్నట్లు ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ఒక లేఖను దీక్షా శిబిరానికి పంపించారు. అనంతరం వంటావార్పు నిర్వహించారు. వీరి దీక్షా శిబిరాన్ని మాజీ ఎమ్మెల్సీ ప్రేమ్‌సాగర్‌రావు సందర్శించి సంఘీభావం ప్రకటించారు. వారికి ఏఐసీసీ సభ్యుడు వాసవి శేఖర్, పట్టణ అధ్యక్షుడు తూముల నరేశ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పూదరి తిరుపతి, బీసీ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ఒడ్డె రాజమౌళి కూడా దీక్షలకు మద్దతుగా నిలిచారు. బీజేపీ బెల్లంపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి కొయ్యల ఏమాజీ, జిల్లా ఉపాధ్యక్షుడు అశోక్, తిరుపతి, సింగరేణి బిడ్డల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎర్రోళ్ల నరేశ్, జిల్లా అధ్యక్షుడు దుగుట లింగస్వామి సంఘీభావం ప్రకటించారు.

అంబేద్కర్ విగ్రహానికి జేపీఎస్‌ల వినతి

కాసిపేట: మండల కేంద్రంలో జూనియర్ పంచాయతీ కార్యదర్శులు అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేసి నిరసన తెలిపారు. తమ డిమాండ్లు పరిష్కరించాలని నినాదించారు.

జేపీఎస్‌లకు మద్దతు

చెన్నూర్‌రూరల్: జేపీఎస్‌లు చేపట్టిన సమ్మెకు వైఎస్సార్ టీపీ చెన్నూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి దుర్గం నగేష్ మద్దతు తెలిపారు. న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని కోరారు.



చెన్నూర్‌లో..



దీక్షలో మాజీ ఎమ్మెల్సీ ప్రేంసాగర్‌రావు

దళారులను అరికట్టేందుకే కొనుగోలు కేంద్రాలు



వేంపల్లిలో ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే దివాకర్‌రావు



దండేపల్లి: కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ



కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే చిన్నయ్య

మంచిర్యాలరూరల్(హాజీపూర్): రైతాంగానికి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను అందుబాటులో తీసుకురావడంతో పాటు గ్రామాల్లో దళారులను పూర్తి స్థాయిలో అరికట్టేందుకు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు అన్నారు. శుక్రవారం వేంపల్లిలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే దివాకర్‌రావు ప్రారంభించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ సందెల వెంకటేశ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సాగి వెంకటేశ్వర్‌రావు, సర్పంచ్ శారద, జెడ్పీ కో ఆప్షన్ నహీం పాషా, మాజీ వైస్ ఎంపీపీ మందపల్లి శ్రీనివాస్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ ఉన్నారు.

జైపూర్‌లో...

జైపూర్: మండలంలోని పలు గ్రామాల్లో ఐకేపీ, డీసీఎంఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందార్భంగా కాన్కూర్‌లో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సర్పంచ్ వెంకటేశ్వర్‌గౌడ్ ప్రారంభించగా వేలాలలో డీసీఎంఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కేంద్రాన్ని సర్పంచ్ శ్యామల, ఎంపీటీసీ రాజేశ్వరి, ఉపసర్పంచ్ నగేశ్‌లు ప్రారంభించారు.

నస్పూర్‌లో..

నస్పూర్: పట్టణ పరిధిలోని సీతారాంపల్లి, విలేజ్ నస్పూర్‌లలో పాక్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే దివాకర్‌రావు శుక్రవారం ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఈసంపల్లి ప్రభాకర్, వైస్ చైర్మన్ తోట శ్రీనివాస్, పాక్స్ చైర్మన్ సందెల వెంకటేశ్, పట్టణ అధ్యక్షుడు అక్కూరి సుబ్బయ్య, ఏట కృష్ణ,కౌన్సిలర్ వంగ తిరుపతి, నాయకులు గరిశ రామస్వామి, ధర్ని మధుకర్ పాల్గొన్నారు.

దండేపల్లిలో...

దండేపల్లి: మండలంలోని కొండాపూర్‌లో డీసీఎంఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎంపీపీ గడ్డం శ్రీనివాస్ ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు శాంతయ్య, లక్ష్మణ్, ఎంపీటీసీ రాజన్న, ఉపసర్పంచ్‌లు రమేష్, మహేష్ పాల్గొన్నారు.

ధాన్యం దళారులకు అమ్మి నష్టపోవద్దు

బెల్లంపల్లిరూరల్: రైతులు వరి ధాన్యాన్ని దళారులకు అమ్మి నష్టపోవద్దని, ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేస్తున్న కొనుగోలు కేంద్రాల్లోనే అమ్ముకుని మద్దతు ధర పొందాలని ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య అన్నారు. శుక్రవారం బెల్లంపల్లి మండలం చాకేపల్లి గ్రామంలో చంద్రవెల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని చిన్నయ్య ప్రారంభించి మాట్లాడారు. రైతులకు కొనుగోలు కేంద్రాల్లోనే మంచి గిట్టుబాటు ధర అందుతుందని సూచించారు. అకాల వర్షాలతో అప్రమత్తంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ సత్యనారాయణ, ఎంపీపీ శ్రీనివాస్, చంద్రవెల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ స్వామి, ఏడీఏ సురేఖ పాల్గొన్నారు.

అంబేద్కర్ ఆలోచన విధానం ఆదర్శం

నెన్నెల: రాజ్యాంగ నిర్మాత, భారత రత్న ప్రపంచ మేధావి అంబేద్కర్ ఆలోచన విధానం నేటి తరానికి ఆదర్శప్రాయమని బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య అన్నారు. మండలంలోని కోణంపేటలో అంబేద్కర్ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహాన్ని శుక్రవారం ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి దిశా నిర్దేశం చేసిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్ అన్నారు. సమాజంలో బహుజనులు, గౌరవప్రదంగా జీవించేందుకు అంబేద్కర్ ఎంతో కృషి చేశారన్నారు. అంబేద్కర్ ఆలోచనలకు, ఆశయాలకు అనుగుణంగా సీఎం కేసీఆర్ రాష్ట్రంలో పరిపాలన సాగిస్తున్నారన్నారు. సమాజంలో అంటరానితనం నిర్మూలించడంతో పాటు మానవ సమాజాన్ని సమైక్యం చేయడంలో కీలకపాత్ర పోషించారన్నారు. ఆయన స్ఫూర్తితో బహుజనులంతా ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం అంబేద్కర్ జీవిత చరిత్ర సినిమా, సాంస్కృతి కార్యక్రమాలు చేపట్టారు. కోణంపేటకు చెందిన రిటైర్డ్ ప్రొఫెసర్ రవిప్రసాద్ ఉన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే చిన్నయ్య

బదిలీపై వెళ్తున్న అధికారికి సన్మానం



అధికారిని సన్మానిస్తున్న జీఎం సంజీవరెడ్డి

శ్రీరాంపూర్: శ్రీరాంపూర్ డివిజన్‌లోని ఇంటర్నల్ ఆడిట్ అధికారిగా పని చేసి మందమర్రి ఏరియాకు బదిలీపై వెళ్తున్న ప్రసాద్‌ను శుక్రవారం ఏరియా అధికారులు ఘనంగా సన్మానించారు. జీఎం చాంబర్‌లో జీఎం బి. సంజీవరెడ్డి శాలువతో సన్మానించారు. కార్యక్రమంలో ఏరియా ఇన్‌చార్జి ఎస్‌ఓటూ జీఎం గోపాల్‌సింగ్, ఏరియా ఇంజనీర్ రమేశ్ బాబు, ఇందారం ఓసీపీ పీఓ శ్రీనివాస్, ఏజెంట్లు రాముడు, డీజీఎంలు అరవిందరావు, చిరంజీవులు, శివరావు, క్వాలిటీ ఇన్‌చార్జి వెంకటేశ్వర్‌రెడ్డి, ఎస్టేట్స్ అధికారి వరలక్ష్మీ, గని మేనేజర్లు స్వామిరాజు, సాయి ప్రసాద్, సంతోశ్‌కుమార్ పాల్గొన్నారు.

మందమర్రిని పంచాయతీగా గుర్తించాలి

మందమర్రిరూరల్: మందమర్రి మున్సిపాలిటీ పరిధిలోని ఊరు మందమర్రి, ఊరు రామకృష్ణాపూర్, నార్లాపూర్‌లను మందమర్రి గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేసి ఎన్నికలు నిర్వహించాలని మందమర్రి గ్రామ పంచాయతీ సాధన కమిటీ డిమాండ్ చేశారు. శుక్రవారం భారీ ర్యాలీ నిర్వహిస్తూ మున్సిపాలిటీ కార్యాలయంలో ఆందోళన చేపట్టారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ గద్దె రాజుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలో 1/70 యాక్ట్ ఉందని, ఎన్నికల నిర్వహణకు అడ్డంకులు చూపిస్తున్న ప్రజాప్రతినిధులు మందమర్రిని గ్రామ పంచాయతీగా చేసి ఎన్నికలు నిర్వహించి అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మందమర్రి గ్రామ పంచాయతీ సాధన కమిటీ సభ్యులు భార్గవ్, రాయమల్లు, ముజాహిద్, తిరుపతి, భీమ్ సేన్ ఉన్నారు.



ర్యాలీ తీస్తున్న సాధన కమిటీ యువకులు

సీఎం చిత్ర పటానికి క్షీరాభిషేకం



క్షీరాభిషేకం చేస్తున్న గౌడ కులస్తులు

చెన్నూర్‌రూరల్: ముఖ్యమంత్రి కేసీఆర్ గౌడ కులస్తులకు రూ.5లక్షల బీమా పథకాన్ని ప్రవేశపెట్టినందుకు చెన్నూర్ పట్టణంలోని గోదావరి సమీపంలోని ఎల్లమ్మ దేవాలయం వద్ద శుక్రవారం గౌడ కులస్తులు కేసీఆర్ చిత్ర పటానికి క్షీరాభిషేకం చేశారు. గౌడ కులస్తులు పాల్గొన్నారు.

నిరుద్యోగ సభను విజయవంతం చేయాలి

కోటపల్లి: ఈనెల 8న సరూర్‌నగర్‌లో జరిగే నిరుద్యోగ సభను విజయవంతం చేయాలని చెన్నూర్ నియోజకవర్గ ఇన్‌చార్జీ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవళి రెడ్డి అన్నారు. శుక్రవారం వెంచపల్లి గ్రామంలో హాత్ సే హాత్ జోడో కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావాలని ఇంటింటా ప్రచార నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు వస్తాయని, నిరుపేదల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనేనని తెలిపారు. కార్యక్రమంలో చెన్నూర్ నియోజకవర్గ పీసీసీ సభ్యులు నూకల రమేశ్, నాయకులు సుఖేందర్, సంపత్, మహేశ్‌ప్రసాద్ తివారి, రాంచందర్, రాజాబాపు, మధుకర్‌గౌడ్, పల్లె రాజు, శంకరయ్య పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ప్రధాన కార్యదర్శి రవళి రెడ్డి

డీఈవోకు సత్కారం

మంచిర్యాలఅర్బన్: పీఆర్‌టీయూ తెలంగాణ ఆధ్వర్యంలో నూతన జిల్లా విద్యాశాఖాధికారిగా బాధ్యతలు స్వీకరించిన యాదయ్యను శుక్రవారం మర్యాద పూర్వకంగా కలుసుకుని శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో పీఆర్‌టీయూ తెలంగాణ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు పర్వతి సత్యానారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి గంగాధర్, రాష్ట్ర అసోసియేటెడ్ అధ్యక్షుడు రవికాంత్‌రావు, ఉపాధ్యక్షుడు సాగర్, రామక్రిష్ణ, జిల్లా అసోసియేటెడ్ అధ్యక్షుడు సంపత్‌కుమార్ పాల్గొన్నారు.

పీహెచ్‌సీలలోనే సుఖ ప్రసవం

మందమర్రిరూరల్: ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోనే సుఖ ప్రసవాలు జరుగుతాయని హెల్త్ ఎడ్యుకేటర్ అల్లాడి శ్రీనివాస్ పేర్కొన్నారు. శుక్రవారం మందమర్రి పట్టణంలోని దీపక్‌నగర్‌లోని పీహెచ్‌సీని సందర్శించి సిబ్బందితో మాట్లాడారు. గర్భిణులకు ప్రభుత్వం అందించే సేవలను వివరించారు. కేసీఆర్ కిట్ అందించడంతో పాటు ముర్రుపాలు ప్రాముఖ్యత తెలియజేయాలని సూచించారు. సీహెచ్‌వో రామ్మూర్తి, నాందేవ్ ఉన్నారు.

సీఎం కప్ నిర్వహణపై సమావేశం

భీమిని: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించే సీఎం కప్ నిర్వహణపై శుక్రవారం భీమిని ఎంపీడీవో కార్యాలయంలో ట్రైనీ కలెక్టర్ గౌతమి , స్థానిక ఎంపీపీ పోతురాజుల రాజేశ్వరి అధికారులతో కలిసి సమావేశం నిర్వహించారు. ఆయా గ్రామపంచాయతీలోని సర్పంచ్‌లు, ఎంపీటీసీలు సహకరించి విజయవంతం చేయాలని కోరారు. వివరాలకు 9440010400, 9652265344, 96526 02090లను సంప్రదించాలన్నారు.

వేమనపల్లి: తెలంగాణ ప్రభుత్వ ఆదేశానుసారం ఈ నెల 15 నుంచి 17వ తేదీ వరకు సీఎం కప్ నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ లక్ష్మయ్య తెలిపారు. వేమనపల్లి మండల కేంద్రంలో శుక్రవారం ఎంపీపీ కోలి స్వర్ణలత ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు.

చెన్నూర్‌రూరల్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి మండలంలో ఈ నెల 15 నుంచి 17వ తేదీ వరకు క్రీడలు నిర్వహించాలని ఆదేశించడంతో శుక్రవారం చెన్నూర్‌లోని ఎంపీడీవో కార్యాలయంలో క్రీడలకు అవసరమైన పరికరాలు, పోటీలు నిర్వహించే స్థలంపై అధికారులు సమీక్ష నిర్వహించారు.ఈ సమావేశంలో ఎంపీపీ మంత్రి బాపు, జెడ్పీటీసీ మోతె తిరుపతి, తహసీల్దార్ శ్రీనివాస్ దేశ్ పాండే, ఎంపీడీవో టి.శ్రీనివాస్, ఎస్సై చంద్రశేఖర్, మున్సిపల్ కమిషనర్ గంగాధర్, పీఈటీ రామయ్య పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ట్రైయినీ కలెక్టర్ గౌతమి

శ్రమశక్తి అవార్డు గ్రహీతకు సన్మానం

శ్రీరాంపూర్: శ్రమశక్తి అవార్డు గ్రహీతలకు శుక్రవారం అర్కే 5 గనిపై ఘనంగా సన్మానించారు. మేడే సందర్భంగా ఈ అవార్డును అందుకున్న టీబీజీకేఎస్ బ్రాంచీ ఉపాధ్యక్షుడు కేతిరెడ్డి సురేందర్‌రెడ్డి, జీఎం చర్చల ప్రతినిధి పెట్టం లక్ష్మణ్, బ్రాంచీ సెక్రెటరీ పానుగంటి సత్తయ్యలను గనిపై జరిగిన కార్యక్రమంలో టీబీజీకేఎస్ ప్రధాన కార్యదర్శి మిర్యాల రాజిరెడ్డి, ఏజెంట్ ఏవీ రెడ్డి, గని మేనేజర్ అబ్దుల్‌ఖాదీర్‌లు ఘనంగా సత్కరించారు. ఫిట్ సెక్రెటరీ మహేందర్‌రెడ్డి, నాయకులు సదయ్య, అన్వేశ్‌రెడ్డి, పొగాకు రమేశ్, సత్యనారాయణ, ఈశ్వరాచారీ, మన్మోహన్, మల్లారెడ్డిలు పాల్గొన్నారు.



సన్మానిస్తున్న ప్రధాన కార్యదర్శి మిర్యాల రాజిరెడ్డి

బెల్లంపల్లి: బెల్లంపల్లికి చెందిన దళితరత్న అవార్డు గ్రహీత కుంబాల రాజేష్‌ను మంచిర్యాల సీఐ ముస్కె రాజు సన్మానించారు. శుక్రవారం స్థానికంగా నిర్వహించిన కార్యక్రమంలో సీఐ అవార్డు గ్రహీత రాజేష్‌ను సత్కరించి అభినందించారు.

భారత్ బచావో జిల్లా సదస్సు

పాతమంచిర్యాల: ఈ నెల 7న జిల్లా కేంద్రంలోని ఎఫ్‌సీఏ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించే భారత్ బచావో జిల్లా సదస్సును విజయవంతం చేయాలని భారత్ బచావో జిల్లా కమిటీ నాయకులు వడ్డేపల్లి మనోహర్ అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలో సదస్సు పోస్టర్లు ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ భారత జాతీయ ఉద్యమాల ఆకాంక్షల సాధన కోసం ఏర్పడిన వేదిక భారత్ బచావో అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భారత్ బచావో నేషనల్ కౌన్సిల్ సభ్యులు గాదె ఇన్నయ్య, రాష్ట్ర కౌన్సిల్ ఇన్‌చార్జి సోమన్న, నాయకులు జైసింగ్ రాథోడ్ హాజరవుతారని తెలిపారు. కార్యక్రమంలో భారత్ బచావో ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు సమ్మ రాజయ్య, కనుకుట్ల మల్లయ్య, నస్పూరి అఖిల్, రంగురాజేశం, ఎం.డి ఇబ్రహీం, గంటుక సోమయ్య, బుద్ధ ప్రభాకర్ పాల్గొన్నారు.



పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

చెన్నూర్: ఈ నెల 7న మంచిర్యాలలోని ఫారెస్టు కమ్యూనిటీ హాల్‌లో నిర్వహించే భారత్ బచావో విజయవంతం చేయాలని భారత్ బచావో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వడ్డెపల్లి మనోహర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ సదస్సుకు భారత్ బచావో వ్యవస్థాకులు గాదె చిన్నయ్య, గోపు సోమన్నలు హాజరు అవుతారన్నారు.

సేవా కార్యక్రమాలకు గుర్తింపు

దండేపల్లి: సేవా కార్యక్రమాలు చేపట్టే వారికి సమాజంలో ఎప్పుడూ గుర్తింపు ఉంటుందని మాజీ ఎమ్మెల్సీ ప్రేంసాగర్‌రావు అన్నారు. మండలం లోని నెల్కివెంకటాపూర్‌లో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వనపర్తి రవి తండ్రి భూమయ్య జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన అంబలి కేంద్రాన్ని శుక్రవారం ప్రారంభించి మాట్లాడారు. రవి ప్రతి యేటా వేసవిలో అంబలి కేంద్రాన్ని ప్రారంభించి ప్రయాణికులు, రహదారి వెంట వెళ్లే వారికి ఉచితంగా అంబలి పంపిణీ చేయడం అభినందనీయం అన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ వనపర్తి మాలిక, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు త్రిమూర్తి, మండల అధ్యక్ష, కార్యదర్శులు వెంకటేశ్వర్లు, సతీష్, సర్పంచ్‌లు శంకరయ్య, చంద్రకళ, నాయకులు సత్యనారాయణ, సత్యంరావు, శుభాష్, రాజన్న, కాంతరావు, జంగు, లక్ష్మీనారాయణ ఉన్నారు.



అంబలి అందిస్తున్న ప్రేంసాగర్‌రావు

వేసవిలో నర్సరీలపై ప్రత్యేక శ్రద్ధ

కోటపల్లి: వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని నర్సరీలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఏపీడీ శంకరమ్మ సిబ్బందికి సూచించారు. శుక్రవారం మండలంలోని జనగామ, వెంచపల్లి, ఆలుగామ గ్రామంలోని నర్సరీల్లో మొక్కలు పెంపకం, హరితహారంలో నాటిన మొక్కలను పరిశీలించారు. వేసవికాలంలో మొక్కలకు సంరక్షించే విధంగా షెడ్లు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఎంపీడీవో భాస్కర్, సర్పంచ్ లక్ష్మణ్‌గౌడ్, సతీశ్, సంతోశ్ పాల్గొన్నారు.



జనగామ నర్సరీ పరిశీలిస్తున్న ఏపీడీ శంకరమ్మ

తెలంగాణ యాసలో లగ్గం పత్రిక

జన్నారం: తెలంగాణ యాసలో ఓ యువకుడు తన పెండ్లి పత్రిక ముద్రించాడు. ఈ పెండ్లి పత్రిక సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతూ ఆలోచింపజేస్తోంది. జన్నారం మండలం రాంపూర్ గ్రామానికి చెందిన మురుకుంట్ల రాజశేఖర్‌కు పొనకల్‌కు చెందిన మనస్వీతో శుక్రవారం వివాహం జరిగింది. ఈ నెల 7న తన ఇంట్లో ఫంక్షన్ చేస్తున్నడు. అయితే భిన్నంగా పెండ్లి పత్రిక కొట్టించాలని తెలంగాణ యాసలో తయారు చేయించి పలువురి మన్ననలు పొందుతున్నాడు.

పెండ్లి పత్రిక ఇలా...

మురుకుంటోళ్ల లగ్గం పిలుపు అని మొదలు పెట్టి.. ఈనెల 5న శుక్రవారం అంబటాళ్లకు పెండ్లి అని పల్లెటూరిలో మాట్లాడుకునే భాషలో ముద్రించాడు. యాదించుకుని పిల్ల, జెల్ల, ముసలి, ముతక అందరు వచ్చి పిల్లగాన్ని, పిలగాన్ను అచ్చింతలు వేసి దీవనార్తి ఇచ్చి, కడుపు నిండా తినిపోతే మా దిల్ ఖుషి అయితదని ప్రత్యేకంగా అచ్చు వేయించాడు. లగ్గం యాడనో తెల్సునా అని వివాహ స్థలం, అడ్రసు పెట్టి బువ్వ తినుడు (విందు) పగటీలి ఒకటీ కొట్టంగా నుంచి నాలుగు కొట్టే వరకు అని రాయించాడు. మారువెండ్లి ఉన్నదుల్లా.. అరుసుకునెటోళ్లు అని రాయడం తెలంగాణ యాసను గుర్తుకు తెచ్చింది.



కొత్తగా ఆలోచించాను



మన ఊళ్లో పుట్టి మన భాష మాట్లాడుతూ ఎవరికీ అర్థం కాని భాషలో పెండ్లి పత్రికను కొట్టిస్తున్నాము. ఇలా కాకుండా అందరికీ అర్థం అయ్యేలా మన భాషలో ఉండేలా ఆలోసించి పత్రిక ఇట్ల కొట్టిచ్చాను. తెలంగాణ యాస మరిచిపోతున్న తరుణంలో గుర్తుంచుకోవాలని ఇలా పత్రిక అచ్చు ఏపించాను.

– రాజశేఖర్, పెండ్లి కొడుకు

మోడల్ నీట్ పరీక్ష

మంచిర్యాలఅర్బన్: ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మోడల్ నీట్ పరీక్ష స్థానిక అల్ఫోర్ కళాశాలలో శుక్రవారం నిర్వహించారు. ఐఐటీ చుక్క రామయ్య సహకారంతో 12ఏళ్లుగా నీట్ పరీక్ష నిర్వహిస్తున్నట్లు ఎస్ఎఫ్ఐ నాయకులు తెలిపారు. ఇందులో 150మంది పరీక్షలకు హాజరైనట్లు తెలిపారు.